క్లుప్తంగా

రోడ్డు మరమ్మతు పనులు

చొప్పదండి: దసరా, దీపావళి పండుగల నేపథ్యంలో పట్టణంలోని ప్రధాన రహదారి మరమ్మతు చేపట్టినట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ తెలిపారు. గతంలో చేపట్టిన పనులను కాంట్రాక్టర్ నిలిపేయడంతో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు రోడ్డు మరమ్మతు పనులు చేపట్టామని, జవహర్ నవోదయ విద్యాలయం నుంచి ఝాన్సీ స్కూల్ వరకు రోడ్డుపై గుంతలు లేకుండా చేస్తామని వివరించారు.

క్షణికావేశంలో జీవితం నాశనం చేసుకోవద్దు

హుజూరాబాద్‌రూరల్: క్షణికావేశంలో జీవితాలను నాశనం చేసుకోవద్దని హుజూరాబాద్ కోర్టు న్యాయమూర్తి పాలడుగు అలేఖ్య అన్నారు. పట్టణంలోని సబ్‌జైల్‌లో బుధవారం నిర్వహించిన గాంధీ జయంతిలో మాట్లాడారు. సహనం, సన్మార్గంలో నడిస్తే అద్భుతమైన భవిష్యత్ ఉంటుందన్నారు. ప్రజాకవి నాగుల సత్యంగౌడ్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. అనంతరం న్యాయమూర్తికి సత్యంగౌడ్ కవితాసంకలనం అందించారు. కార్యక్రమంలో సీఐ తిరుమల్‌గౌడ్ ఉన్నారు.

వాటర్ డిస్పెన్సర్ అందజేత

హుజూరాబాద్‌రూరల్: పట్టణంలోని ప్రభుత్వాసుపత్రికి రాంపూర్ గ్రామానికి చెందిన ముషం శ్రీనివాస్ రూ.పదివేలు విలువ చేసే డిస్పెన్సర్‌ను బుధవారం ఆసుపత్రి ఆర్ఎంవో సుధాకర్‌రావు సమక్షంలో అందజేశారు. ఈసందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ... ఆసుపత్రిలో మెరుగైన సేవలందించడం ఆనందంగా ఉందని, పాపపుట్టిన సందర్భంగా వాటర్ డిస్పెన్సర్‌ను అందజేశానని తెలిపారు.

నిబంధనలు పాటించాలి

జమ్మికుంట: ఆటో డ్రైవర్లు బస్టాండ్ ఏరియాలో పార్కింగ్ నిబంధనలు పాటించాలని టౌన్ సీఐ వరంగంటి రవి సూచించారు. బుధవారం బస్టాండ్ ఆవరణలో ఆటోడ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పండుగల సందర్భంగా రద్దీ అధికంగా ఉంటుందని, ప్రజలు, ఇతర వాహనదారులకు ఇబ్బంది కలిగించొద్దన్నారు. బస్టాండ్, గాంధీచౌక్ వద్ద రాంగ్ పార్కింగ్, డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో పోలీసులు, ఆటోడ్రైవర్లు పాల్గొన్నారు.

గుంతలు పూడ్చివేత

శంకరపట్నం: మండలంలోని మొలంగూర్-కేశవపట్నం రోడ్డుపై ఏర్పడిన గుంతల్లో కాంగ్రెస్ నాయకులు బుధవారం మొరంపోసి చదును చేశారు. ఇటీవల వర్షాలకు గుంతలు ఏర్పడి రాకపోకలకు ఇబ్బంది పడుతున్న విషయాన్ని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు కాంగ్రెస్ నాయకులు వివరించారు. ఎమ్మెల్యే గుంతలు పూడ్చాలని నాయకులను ఆదేశించారు.

పోస్టర్ ఆవిష్కరణ

చిగురుమామిడి: మహిళలపై అత్యాచారాలు, హత్యలు పెరుగుతున్నాయని, ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని హుస్నాబాద్ నియోజకవర్గ బహుజన బతుకమ్మ నిర్వహణ కమిటీ కన్వీనర్ మేకల వీరన్నయాదవ్ అన్నారు. హుస్నాబాద్‌లో 7న నిర్వహించే బహుజన బతుకమ్మ పోస్టర్‌ను సుందరగిరి శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం ఎదుట బుధవారం ఆయా పార్టీల నాయకులతో కలిసి ఆవిష్కరించారు. పార్టీ మండల అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, మాజీ సర్పంచ్ రమేశ్, నాయకులు పాల్గొన్నారు.

శ్రమదానం

చొప్పదండి: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఆవరణలో బుధవారం చైర్‌పర్సన్ గుర్రం నీరజ ఆధ్వర్యంలో శ్రమదానం నిర్వహించారు. స్వచ్ఛభారత్ దివాస్ కార్యక్రమంలో భాగంగా కమిషనర్ కె.నాగరాజు, వైస్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో పట్టణంలోని రోడ్లను శుభ్రం చేశారు. మున్సిపల్ సిబ్బంది, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

రామడుగు: అండర్-17 విభాగంలో రామడుగు మోడల్ స్కూల్‌కు చెందిన నలుగురు విద్యార్థులు రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ డి. నాగరాజు తెలిపారు. రాగం ఈశ్వర్, మామిడి సంజీవ్, మామిడి సిద్ధార్థ, బోయిని చైతన్య ఈనెల 3 నుంచి 5వ తేదీ వరకు నారాయణపేట్ జిల్లా కోస్గిలో నిర్వహించే ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారు. విద్యార్థులను ప్రిన్సిపాల్ నాగరాజు, ఎంఈవో వేణుకుమార్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, పీడీ దీప, మనోజ్‌కుమార్, శ్రీనివాస్ అభినందించారు.

జిల్లాస్థాయి స్మారక క్రికెట్ పోటీలు ప్రారంభం

శంకరపట్నం: మండలంలోని కేశవపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో బుధవారం గాజుల నందన్ స్మారక జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను ఎస్సై రవి ప్రారంభించారు. కార్యక్రమంలో నిర్వాహకుడు శ్రీనివాస్, మార్కెట్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

నేత్రదానంపై అవగాహన

జమ్మికుంట: పట్టణానికి చెందిన బత్తిని సత్య ఇటీవల మృతి చెందగా కుటుంబ సభ్యులు ఆమె కళ్లను దానం చేశారు. బుధవారం సదాశయ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు మచ్చగిరి నరహరి ఆధ్వర్యంలో సంస్మరణ సభ, నేత్రదానంపై అవగాహన కల్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు జ్ఞాపిక అందజేశారు. బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.



పాటల్లో కష్ట సుఖాలుండేవి



మానకొండూర్: ఎంగిలిపూల బతుకమ్మ కంటే ముందుగా బొడ్డెమ్మ ఆడేటోళ్లం. సద్దుల బతుకమ్మ వరకూ ఎంతో సంతోషంగా గడిపేవాళ్లం. ప్రస్తుతం డీజే పాటలతో ఆడుతున్నారు. కష్ట సుఖాలు తెలిపే విధంగా పాటలు ఉండటం లేదు. ఇప్పటికంటే గతంలోనే బాగుండే. - గౌడ ఎల్లవ్వ, ఖాదర్‌గూడెం

డీజే పాటలకు డ్యాన్స్ చేయడం బాగాలేదు



మానకొండూర్: గ్రామీణ ప్రాంతాల్లో చాలా సందడిగా కొనసాగుతుంది. బతుకమ్మ పాటలు క్రమ పద్ధతిలో చప్పట్లతో పాడుతూ సంతోషంగా గడుపుతుంటాం. డీజే పాటలకు డ్యాన్స్ చేయడం బాగాలేదు. - గౌడ భాగ్యలక్ష్మీ, ఖాదర్‌గూడెం

సంతోషంగా గడుపుతాం



మానకొండూర్: బతుకమ్మ వచ్చిందంటే చాలా సంతోషంగా ఉంటుంది. కొత్త బట్టలు, రంగురంగు పూల బతుకమ్మలతో ఆటపాటలు సంతోషాన్ని కలిగిస్తాయి. సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది. - గసికంటి స్వాతి, మానకొండూర్

మహాత్ముడికి ఘన నివాళి

చొప్పదండి, హుజూరాబాద్, మానకొండూర్, హుస్నాబాద్ నియోజకవర్గాల్లోని గ్రామాల్లో బుధవారం మహాత్మా గాంధీ జయంతి నిర్వహించారు. ఈసందర్భంగా జాతిపిత విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలన కొనియాడారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని వీధులను శుభ్రం చేశారు. అహింసా మార్గంలో దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చారని కొనియాడారు. ప్రభుత్వ ఆఫీసులు, జీపీ కార్యాలయాలు, సంఘాల, పార్టీ ఆఫీసుల ఆవరణల్లో నిర్వహించిన వేడుకల్లో అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు. - సాక్షి నెట్‌వర్క్



చొప్పదండి: గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ నీరజ



మానకొండూర్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో



రామడుగు: గాంధీజీ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న లయన్స్ క్లబ్ ప్రతినిధులు



గంగాధర: ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో..



జమ్మికుంట: వావిలాల ఖాదీప్రతిష్ఠాన్‌లో నూలు వడుకుతున్న వొడితెల ప్రణవ్



ఇల్లందకుంటలో నివాళి అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



మానకొండూర్: లక్ష్మీపూర్‌లో బీజేపీ ఆధ్వర్యంలో





రామడుగు: మండలంలోని వెలిచాల గ్రామంలో తెలంగాణ తల్లి విగ్రహం ఎదుట ప్రధాన రోడ్డుపై భారీ గుంత ఏర్పడింది. గుంతలో నీరు నిల్వడంతో వాహనదారులు, ప్రయాణికులు నిత్యం ఇబ్బందిపడుతున్నారు. సంబంధిత అధికారులు తక్షణం స్పందించి గుంతను పూడ్చాలని కోరుతున్నారు. కాడె నర్సింగం, వెలిచాల

ఈ సమస్యపై స్పందించాల్సిన అధికారి
శ్రావణ్‌కుమార్, ఎంపీవో, రామడుగు సెల్ నం : 9291241882

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9848408781, 8790144227, 9553955664

సన్మానం



శంకరపట్నం: ఉద్యమకారులను సన్మానం

జమ్మికుంట: జమ్మికుంట మున్సిపల్ పరిధిలో స్వచ్ఛతాహీ సేవలో భాగంగా బుధవారం మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్‌రావు, కమిషనర్ అయాజ్ పారిశుద్ధ్య కార్మికులను శాలువాలతో సన్మానించారు. అనంతరం పట్టణంలోని శివాలయం ఆవరణలో శ్రమదానం చేసి సివిల్ ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటారు. వైస్ చైర్‌పర్సన్ దేశిని స్వప్నకోటి, మేనేజర్ రాజిరెడ్డి, కౌన్సిలర్లు, అధికారులు ,సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారులకు..

శంకరపట్నం: మండలంలోని కన్నాపూర్ మాజీ ఎంపీటీసీ భాగ్యలక్ష్మి, మాజీ వైస్ ఎంపీపీ మోతె ఎల్లారెడ్డి దంపతులు బుధవారం తెలంగాణ ఉద్యమకారులను సన్మానించారు. తెలంగాణ ఉద్యమం చేసిన కనకం కుమారస్వామి, రాసమల్ల శ్రీనివాస్, రంగు శ్రీనివాస్, గోపు మల్లేశం, వీరస్వామి, శేషాచార్యులు, కల్లూరా పోచయ్య, కృష్ణారెడ్డి, చెరుకు వెంకటేశం, సుధాకర్, శ్రీనివాస్, గోపి, అంకూష్‌ను శాలువాలతో సత్కరించారు. మాజీ వైస్‌ఎంపీపీ దంపతులను తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర కోఆర్డినేటర్ ప్రసన్న సన్మానం చేశారు.

డీఎస్సీ టాపర్‌కు..

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని చెల్పూర్ గ్రామానికి చెందిన శనిగరపు మేఘన డీఎస్సీ ఫలితాల్లో జిల్లా టాపర్‌గా నిలిచింది. ఈసందర్భంగా ప్రజా సంఘాల నాయకులు, అంబేద్కరిస్టులు శాలువాతో సత్కరించి మెమోంటో అందజేశారు. నాయకులు రత్నం, శనిగరం ఐలయ్య, శనిగరం భాస్కర్, వేల్పుల ప్రభాకర్, పుల్ల విజయ్‌కుమార్, కుమారస్వామి తదితరులు ఉన్నారు.

కబడ్డీ అసోసియేషన్ జిల్లా కార్యదర్శికి..

గన్నేరువరం: కరీంనగర్ కబడ్డీ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి బుర్ర మల్లేశంగౌడ్‌ను మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు ఉపేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం శాలువాలతో సన్మానించారు. గ్రామశాఖ అధ్యక్షుడు చింతల శ్రీధర్‌రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాతంగి అనిల్, న్యాత జీవన్, బీసీసెల్ గ్రామశాఖ అధ్యక్షుడు బుర్ర శ్రీకాంత్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, బుర్ర రమణ, మీసం రాములు, నక్క దామోదర్, పాకాల పర్శరాం, పురుషోత్తం శ్రీను పాల్గొన్నారు.

గ్రామసభలు



రామడుగులో జీపీ సిబ్బందిని సన్మానిస్తున్న ఎంపీడీవో రాజేశ్వరి

చిగురుమామిడి: పారిశుద్ధ్య సిబ్బంది సేవలు గొప్పవని తహసీల్దార్ రమేశ్, ఎంపీడీఓ ఖాజామొయినొద్దీన్ అన్నారు. బుధవారం గాంధీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం మండలంలోని గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి ఈజీఎస్ పనులపై సమీక్షా సమావేశాలు నిర్వహించారు. దసరా పండుగ సందర్భంగా దుస్తులు, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. చిగురుమామిడిలో పారిశుద్ధ్య కార్మికుడు రాములు కాళ్లు కడిగి దుస్తులు అందించారు. గ్రామ పంచాయతీ ప్రత్యేకాధికారులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

రామడుగు: గాంధీ జయంతి పురస్కరించుకొని మండలంలోని గ్రామాల్లో ప్రత్యేకాధికారుల అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించారు. గ్రామాల్లో చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులపై చర్చించారు. వెదిరలో ప్రత్యేకాధికారి తహసీల్దార్ వెంకటలక్ష్మి, రామడుగులో ప్రత్యేకాధికారి ఎంపీడీవో రాజేశ్వరి హాజరై జీపీ సిబ్బందిని సన్మానించారు. గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

గన్నేరువరం: మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల్లో అధికారులు బుధవారం గ్రామసభలు నిర్వహించారు. జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో చేపట్టే పనులపై తీర్మానం చేశారు. బతుకమ్మ ఏర్పాట్లు, పారిశుద్ధ్యం తదితర అంశాలపై చర్చించారు. ఎంపీవో శ్రీనివాస్, ప్రత్యేకాధికారులు, కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

- **'హైడ్రా పేరుతో ఇళ్లు కూలుస్తున్నారు'**

గంగాధర: రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను ఇబ్బందులు పెడుతుందని, ప్రజలు ప్రభుత్వాన్ని అసహ్యించుకుంటున్నారని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. మండలంలోని మధురానగర్ చౌరస్తాలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. హైడ్రాతో పేదల ఇళ్లను కూల్చేస్తూ వారిని రోడ్డుపాలు చేస్తుందని, వరి కోతకు వస్తున్నా రైతు భరోసా ఊసేలేదన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

- **నూతన కార్యవర్గం**

చిగురుమామిడి: మండలంలోని ఇందుర్తి గ్రామంలో బుధవారం తెలంగాణ రంగస్థల కళాకారుల వేదిక సంక్షేమ సంఘం ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్షుడిగా సంపత్, గౌరవాధ్యక్షుడిగా పోచయ్య, ఉపాధ్యక్షులుగా పోచయ్య, చంద్రయ్య, ప్రధాన కార్యదర్శిగా హన్మయ్య, కార్యదర్శిగా రాయమల్లు, కోశాధికారిగా రాజయ్య, సహాయ కార్యదర్శిగా వెంకయ్య ఎన్నికయ్యారు. రాష్ట్ర నాయకుడు స్వామి, మల్లికార్జున్‌రెడ్డి, చంద్రారెడ్డి, బాబు పాల్గొన్నారు.

- **ర్యాలీలు**

హుజూరాబాద్‌రూరల్: నేషనల్ యాంటీ డ్రగ్ డేను పురస్కరించుకొని సాహితి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం 2 కే రన్‌ను సీఐ తిరుమల్‌గౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక ప్రారంభించారు. ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ కుమార్, వైస్ చైర్మన్ కొలిపాక రమేశ్, ఫౌండేషన్ అధ్యక్షుడు ఏనుగు మహిపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చొప్పదండి: పట్టణంలో గాంధీ జయంతిని పురస్కరించుకొని పిరమిడ్ స్పిర్చువల్ సొసైటీ మూమెంట్ చొప్పదండిశాఖ ఆధ్వర్యంలో బుధవారం ప్లకార్డులతో శాఖాహార ర్యాలీ నిర్వహించారు.

- **రూ.పదివేలు విరాళం**

సైదాపూర్: ఆకునూర్‌లో బీజేపీ కార్యకర్తలు దసరా పండుగ, వీధి దీపాల కోసం బుధవారం రూ.పదివేలు విరాళంగా అందజేశారు. గత ఎంపీ ఎన్నికల్లో బీజేపీకి ఎక్కువ ఓటు శాతం వచ్చిన గ్రామానికి కార్యకర్తలకు రూ.పదివేలు ఇస్తానని ఎన్నికల ప్రచారంలో కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్ మాట ఇచ్చారు.

పూల పండుగ ప్రారంభం

చొప్పదండి, హుజూరాబాద్, మానకొండూర్, హుస్నాబాద్ నియోజకవర్గాల్లో బుధవారం బతుకమ్మ సంబురాలు ప్రారంభమయ్యాయి. తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి సాయంత్రం వరకు ఆడిపాడారు. తొమ్మిది రోజుల పాటు నిర్వహించే బతుకమ్మ వేడుకలు ఎంగిలి పూల బతుకమ్మతో మొదలయ్యాయి. అన్ని గ్రామాలలో మహిళలు కూడళ్ల వద్ద చిన్న బతుకమ్మలను తీసుకువచ్చి ఆటపాటలతో గడిపారు. రంగు రంగుల బతుకమ్మలను పూల పేర్చారు. మహిళలు, యువతులు ఒక్కేసి పువ్వేసి పాటలు పాడుతూ ఆడిపాడారు. బతుకమ్మ కోసం అన్ని ఏర్పాట్లు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. వేడుకల్లో అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు. - సాక్షి నెట్‌వర్క్



జమ్మికుంట పట్టణంలో బతుకమ్మ సంబరాలు



చిగురుమామిడి: బొమ్మనపల్లిలో బతుకమ్మ వేడుకలు..



తిమ్మాపూర్ మండల కేంద్రంలోని శ్రీహోమ్స్ కాలనీలో...



జమ్మికుంట: కోరపల్లిలో..



హుజూరాబాద్ పట్టణంలో ...



శంకరపట్నం: కేశవపట్నంలో మహిళలు



గంగాధర: గట్టుభూత్కూర్ సాయివిద్యానికేతన్‌లో..



గన్నేరువరం: పారువెల్లలో...



శంకరపట్నం: కేశవపట్నంలో బతుకమ్మలతో



రామడుగు: రుద్రారం గీతాంజలి పాఠశాలలో బతుకమ్మ వేడుకల్లో విద్యార్థులు



శంకరపట్నం: కన్నాపూర్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

కరెంట్‌షాక్‌తో జీపీ కార్మికుడికి గాయాలు

వీణవంక: మామిడాలపల్లి గ్రామానికి చెందిన జీపీ కార్మికుడు గుండేటి రాజు అలియాస్ రజిని వీధిలైట్లు అమర్చుతుండగా విద్యుత్ షాక్ తగిలి తీవ్రగాయాల పాలయ్యాడు. గ్రామస్తుల వివరాలు.. బతుకమ్మ పండుగ పురస్కరించుకొని గ్రామంలో జీపీ తరఫున వీధిలైట్లు అమర్చుతున్న క్రమంలో ఒక్కసారిగా విద్యుత్ సరఫరా కావడంతో రాజు స్తంభంపై నుంచి కిందపడ్డాడు. తీవ్రగాయాలతో పాటు శరీరం కొంత మేర కాలిపోయింది. వెంటనే కరీంనగర్ ఆస్పత్రికి తరలించారు. ప్రభుత్వం సాయం అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు. విద్యుత్ అధికారులు తక్షణ సాయం అందించాలని ఎన్ఎస్‌యూఐ నాయకుడు గుండేటి మహేశ్ కోరారు.

చికిత్స పొందుతూ మృతి

శంకరపట్నం: మండలంలోని ఆముదాలపల్లి గ్రామానికి చెందిన గడ్డం కుమారస్వామి (27) వరంగల్ ఎంజీఎంలో చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందినట్లు కేశవపట్నం ఎస్సై రవి తెలిపారు. గ్రామానికి చెందిన గడ్డం కుమారస్వామి, చిమ్మని అనుదీప్ స్నేహితుని కారులో సెప్టెంబర్ 29న మొలంగూర్ వైపు వెళ్తుండగా ఆముదాలపల్లి శివారులో కారు బండరాయిని ఢీకొని పల్టీలు కొడుతూ పొలంలో బోల్తాపడింది. ప్రమాదంలో తీవ్ర గాయాలైన కుమారస్వామిని వరంగల్ ఎంజీఎం తరలించారు. మృతుడి తండ్రి పోచయ్య ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

జమ్మికుంట: ఇసుక అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకొని బుధవారం ఇద్దరిపై కేసు నమోదు చేశామని టౌన్ సీఐ వరంగంటి రవి తెలిపారు.మండలంలోని తనుగుల గ్రామానికి చెందిన డ్రైవర్ జూకంటి కమల్‌కుమార్, యాజమాని అకినపల్లి సారయ్య మానేరు వాగు నుంచి ఇసుక అక్రమంగా తరలిస్తుండగా మున్సిపల్ పరిధి కొత్తపల్లిలోని మడిపల్లి ఎక్స్‌రోడ్డు వద్ద పట్టుకున్నట్లు వివరించారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు | వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు | శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

కరీంనగర్ జిల్లా :
9951602933, 9951602958, 9951602824
Office mail : knrjagati@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.

రమేష్, ACO - 7997958214
కరీంనగర్ : రాజశేఖర్ - 9618304759
చొప్పదండి : ముందయ్య - 7997958217
మానకొండూర్ : మహేశ్ - 9573106760
హుజూరాబాద్ : రమేష్, ACO - 7997958214
టోల్ ఫ్రీ నెం. : 1800 425 9899